TELANGANA RISING
CURE - PURE - RARE

# T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

ఆగస్టు 2026
Vol. VIII, Issue 40















టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్లీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



TSAT.TV
AUGUST 2026
Vol. VIII, Issue 40
http:softnet.telangana.gov.in



విద్య అంటే కేవలం పట్టా కాదు.. ఉద్యోగం అంటే కేవలం ఒక నియామక పత్రం కాదు. విద్యార్థి నేర్చుకున్న జ్ఞానం, అతను సాధించిన నైపుణ్యం, పరిశ్రమలకు అవసరమైన సామర్థ్యం ఒకే దారిలో కలిసినప్పుడే యువతకు సరైన ఉపాధి అవకాశాలు అందుతాయి. ఈ దిశగా దేశంలో నీతి ఆయోగ్, మన రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను సమూలంగా మార్చేందుకు కృషి చేస్తున్నాయి. పాఠశాల స్థాయి నుంచే నైపుణ్య విద్యను అందించడం, పరిశ్రమలతో విద్యాసంస్థలకు అనుసంధానం పెంచడం, అప్రెంటిస్‌షిప్ అవకాశాలను విస్తరించడం, విద్యార్థి జీవితాంతం సాధించిన నైపుణ్యాలను గుర్తించే డిజిటల్ స్కిల్స్ పాస్‌పోర్ట్‌ను తీసుకురావడం వంటి నీతి ఆయోగ్ ప్రతిపాదనలు భవిష్యత్ ఉద్యోగ ప్రపంచానికి యువతను సిద్ధం చేసే దిశగా ఉన్నాయి. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విడివిడిగా కాకుండా విద్య నుంచి ఉపాధి వరకు నిరంతర ప్రయాణంగా ఉండాలన్న ఆలోచన ఈ మార్పుల్లో ప్రధానమైనది. ఇదే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం సైతం కొన్ని ప్రతిపాదనలతో ఐటీఐ, ఏటీసీ వ్యవస్థల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, శక్తి విభాగంలో స్కిల్ యూనివర్సిటీతో కలిసి పనిచేసేలా కృషి చేస్తుంది. తద్వారా విద్యార్థులకు చదువుకునే సమయం నుంచే ఇండస్ట్రీతో కలిసి పనిచేస్తూ, భవిష్యత్తుకు అవసరమైన స్కిల్స్ నేర్చుకునేలా వీటిని రూపొందిస్తుంది. అందువల్ల ప్రస్తుతం విద్యా సంస్థలకు, ఇండస్ట్రీకి మధ్య ఉన్న గ్యాప్ తొలగిపోవడంతో నైపుణ్యం ఉన్న మానవ వనరులు నిర్మితమై, అటు ఇండస్ట్రీలకు, ఇటు విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు నెరవేరుతాయి. దేశాన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే తరగతి గది–పరిశ్రమ–ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలి. గ్రామీణ యువత, మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు కూడా నాణ్యమైన నైపుణ్య శిక్షణకు చేరువయ్యేలా అవకాశాలను విస్తరించాలి. ప్రభుత్వం విధానాలు రూపొందించడం ఎంత ముఖ్యమో, వాటిని పరిశ్రమలు, విద్యాసంస్థలు, శిక్షణ సంస్థలు సమర్థంగా అమలు చేయడం అంతే ముఖ్యం. భారత్‌లో యువతే అతిపెద్ద బలం. అయితే ఈ జనాభా బలం ఆర్థిక ప్రగతికి దోహదపడాలంటే విద్యార్థి చేతిలో పట్టా మాత్రమే కాకుండా పరిశ్రమ అడిగే నైపుణ్యం కూడా ఉండాలి. కృత్రిమ మేధ, ఆటోమేషన్, డిజిటల్ సాంకేతికతలు ఉద్యోగ స్వరూపాన్నే మార్చుతున్న ప్రస్తుత తరుణంలో నిన్నటి నైపుణ్యాలతో రేపటి ఉద్యోగాలను అందుకోవడం సాధ్యం కాదు. అందుకే నిరంతర అభ్యాసం, పునఃనైపుణ్యాభివృద్ధి, నూతన నైపుణ్యాల సాధన యువత జీవితంలో భాగం కావాలి.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలు: గైడెన్స్ క్లాసులు
- పరీక్ష ఏదైనా కంటెంట్ అందించడమే టి-సాట్ లక్ష్యం
- ఆర్ఆర్‌బీ లోకోపైలట్ పోటీ పరీక్షలపై టి-సాట్ పాఠాలు
- కరంట్ అఫైర్స్: జూన్ 2026 నెల జాతీయ, అంతర్జాతీయ అంశాలు
- ఉద్యోగార్థుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: యూరాలజికల్ క్యాన్సర్లు... అపోహలు – వాస్తవాలు
- రైతుమిత్ర: ఖరీఫ్ పంటల్లో పోషక యాజమాన్యం – సూచనలు
- మనోమిత్ర: వింటూ కాపాడుకుందాం
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీల విశేషాలు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


## విద్యా, ఉద్యోగ వార్తలు

### ఆగస్టు 19 నుంచి టీజీ పోలీసు ఉద్యోగాల దరఖాస్తులు.. 7,437 పోస్టులు



హైదరాబాద్: తెలంగాణ పోలీసు శాఖలోని పోలీసు, ప్రత్యేక రక్షణ దళం, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆగస్టు 19న ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్ఐ స్థాయి పోస్టులకు సివిల్, రిజర్వ్ ఎస్ఐ, ప్రత్యేక రక్షణ దళ ఎస్ఐ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, డిప్యూటీ జైలర్ పోస్టులు ఉండగా, కానిస్టేబుల్ స్థాయిలో సివిల్, ఏఆర్, ప్రత్యేక రక్షణ దళం, ఫైర్ ఫైటర్, వార్డర్, డ్రైవర్, మెకానిక్ తదితర పోస్టులు ఉన్నాయి. ప్రాథమిక రాత పరీక్ష, ఫిజికల్ టెస్ట్, తుది రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ద్వారా ఎంపిక జరుగుతుంది.

### TGPSC AEE

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 07

### RRB

రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 03

### MANOMITHRA

తీవ్రమైన మానసిక వేదనలో ఉన్న వ్యక్తితో మనం మాట్లాడే ప్రతి మాట వారి మనసుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని...

Continued on Page 10

### AROGYAMITHRA

యురాలజికల్ క్యాన్సర్లను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ప్రముఖ యూ...

Continued on page 11

### RAITHUMITHRA

మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంటల పెరుగుదల, అధిక దిగుబడి రావాలంటే పోషక పదార్థాలు అవసరమని...

Continued on page 12

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## హైదరాబాద్‌లో ఆరోగ్యమిత్రల నియామకం.. 50 పోస్టులు



హైదరాబాద్: రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్ పరిధిలో ఇటీవల సీఎం ప్రారంభించిన సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిలో 50 ఆరోగ్యమిత్ర పోస్టులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయడానికి హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థులకు ఈవారంలోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపికైన వారు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించిన విధుల్లో పనిచేయాల్సి ఉంటుంది.

## ఐఐటీ హైదరాబాద్‌లో పరిశోధన అవకాశాలు



హైదరాబాద్: ఐఐటీ హైదరాబాద్‌లో వివిధ విభాగాల్లో జూనియర్ పరిశోధకులు, ప్రాజెక్టు సిబ్బంది నియామకాలకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ ఈ వారంలో కొనసాగింది. కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్, విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన ప్రాజెక్టుల్లో పరిశోధన అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. పోస్టును బట్టి బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ, పీహెచ్‌డీ వంటి విద్యార్హతలు కోరుతున్నారు.

## సెప్టెంబర్ 9 వరకు సీబీఐసీ 2,615 ఉద్యోగాలకు దరఖాస్తులు..



న్యూఢిల్లీ: భారత సైన్యానికి చెందిన ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్ వివిధ గ్రూప్-సీ పోస్టుల భర్తీకి 2,615 ఖాళీలతో నియామక ప్రకటన వెలువడింది. మెటీరియల్ అసిస్టెంట్, ఫైర్‌మ్యాన్, ఎంటీఎస్ తదితర పోస్టులు ఇందులో ఉన్నాయి. పోస్టును బట్టి పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ అర్హతలు నిర్ణయించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఆగస్టులో ప్రారంభమై సెప్టెంబర్ 23 వరకు కొనసాగనుంది. ఎంపిక ప్రక్రియలో రాత పరీక్షతో పాటు పోస్టును బట్టి శారీరక దక్షత, నైపుణ్య పరీక్షలు ఉంటాయి.

## ఉద్యోగ భవిష్య నిధి సంస్థలో 80 సహాయ కమిషనర్ పోస్టుల భర్తీ



న్యూఢిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థలో సహాయ భవిష్య నిధి కమిషనర్ పోస్టుల భర్తీకి యూపీఎస్సీ ప్రత్యేక నియామక ప్రకటన జారీ చేసింది. మొత్తం 80 పోస్టుల్లో 29 సాధారణ, 8 ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, 18 ఇతర వెనుకబడిన వర్గాలు, 15 ఎస్సీ, 10 ఎస్టీ పోస్టులు ఉన్నాయి. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ అర్హతగా ఉండాలి. సాధారణ అభ్యర్థులకు గరిష్ఠ వయస్సు 35 సంవత్సరాలు కాగా, రిజర్వేషన్ వర్గాలకు నిబంధనల ప్రకారం సడలింపు ఉంటుంది. ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు; ఎంపికకు డిసెంబర్ 20న నియామక పరీక్ష నిర్వహించనున్నారు.

"పుస్తకం గొప్పతనం అందులో ఉన్న విషయం మీద ఆధారపడదు, అది మనకు అందించే ప్రేరణపై ఆధారపడి ఉంటుంది" - గాంధీజీ

All Rights Reserved. Copyright ©2019 by SoFTNET
Continuation...

## ఐబీపీఎస్ 11,403 క్లర్క్ దరఖాస్తుల గడువు ముగింపు.



ముంబై: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ పోస్టుల భర్తీకి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ నిర్వహిస్తున్న నియామకానికి దరఖాస్తుల గడువు ఆగస్టు 21తో ముగిసింది. దేశవ్యాప్తంగా 11,403 ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ నియామక ప్రక్రియ చేపట్టారు. ప్రాథమిక, ప్రధాన పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

## ఐబీపీఎస్ ప్రొబేషనరీ ఆఫీసర్ పరీక్షకు హాల్‌టికెట్లు విడుదల




ముంబై: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రొబేషనరీ ఆఫీసర్, మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల నియామకానికి సంబంధించిన ప్రాథమిక పరీక్ష హాల్‌టికెట్లను ఐబీపీఎస్ ఆగస్టు 14న విడుదల చేసింది. సీఆర్పీ పీవో/ఎంటీ -16 ప్రక్రియలో పాల్గొంటున్న అభ్యర్థులు తమ నమోదు వివరాలతో హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రాథమిక పరీక్షకు అర్హత సాధించిన వారు ప్రధాన పరీక్షకు వెళ్తారు.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 17

- వి.ఎస్ నైపాల్ (సాహిత్యానికి నోబెల్ బహుమతి పొందిన భారతీయ సంతతి రచయిత) పుట్టినరోజు – 1932
- తెలుగు రచయిత కొడవటిగంటి కుటుంబరావు మరణం – 1980
- భువన చంద్ర (గీత రచయిత) పుట్టినరోజు - 1949

## ఆర్.ఆర్.బి.లో టెక్నీషియన్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి పదకొండు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో అర్థిమెటిక్ వర్క్ అండ్ వెజెస్, పైప్స్ అండ్ సిస్టేర్న్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. జనరల్ సైన్స్ లో వేవ్స్, సౌండ్, హీట్ పాఠాలతో పాటు మ్యాథమెటిక్స్ లో భాగంగా స్వేర్ రూట్స్ అండ్ క్యూబ్ రూట్స్, ట్రైన్స్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

"చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది" - రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB - ALP

| |
|---|
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Pipes And Cistern (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : National Parks Of India \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Progression (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics : Sound (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Pipes And Cistern (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Census of India \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Square Roots and Cube Roots \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics : Sound (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Works and Wages (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge: First in India \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Heat (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Pure Maths : Logarithms \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science Chemistry : Types Of Chemical Reactions \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Chatbots, Robots & AI \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Time And Distance (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Heat (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Festivals of India (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science Chemistry : Atomic Structure (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Festivals of India (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Trains (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Light (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science Chemistry : Chemical Bonding (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Geographical Indications \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Trains (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Light (Part-3) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు ఆగష్టు 18

- తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించినట్లు భావిస్తున్నారు – 1945
- చలనచిత్ర పాటల ప్రముఖ రచయిత గుల్జార్ జననం – 1934
- గుణపతి కేశవ రెడ్డి (జి.కె.రెడ్డి, జర్నలిస్ట్) మరణం – 1987
- సుప్రసిద్ధ భారతీయ రాజకీయవేత్త మరియు దౌత్య వేత్త విజయలక్ష్మి పండిట్ జననం – 1900
- పండిట్ విష్ణు దిగంబర్ (అంధ సంగీతకారుడు) జన్మదినం – 1872
- స్పేస్ స్టేషన్ సాల్యూట్-7 కు తొలి మహిళా కాస్మోనాట్ ను సోవియట్ యూనియన్ పంపింది - 1940
- హీలియం డిస్కవరీ డే: సౌర గ్రహణం సమయంలో మొట్ట మొదట సారిగా హీలియం కనుగొనబడింది – 1868

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| #Economy - Banks (బ్యాంకులు) (Part-1) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Polity & Constitution- Indian Citizenship \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Logical Reasoning - Statement Arguments \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Mulki Nibandhanalapai Court Tirpulu \| General Studies for All Competitive Exams |
| Indian Economy - Banks (బ్యాంకులు) (Part-2) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Polity & Constitution - Fundamental Rights (Part-1) \| GS for All CE \| T-SAT |
| Logical Reasoning - Statement Conclusion \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Jai Andhra Movement \| General Studies For All Competitive Exams \| T-SAT |
| Indian Polity & Constitution - Fundamental Rights (Part-2) \| GS for All CE \| T-SAT |
| Indian Economy - ఆర్థిక సంస్కరణలు (Part-01) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Logical Reasoning - Decision Making \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Aru Suthrala Pathakam (ఆరు సూత్రాల పథకం) \| General Studies For All CE \| T-SAT |
| Indian Economy - ఆర్థిక సంస్కరణలు (Part-2) \| General Studies for All Competitive Exams \|\| T-SAT |

“గొప్ప ఆరోగ్య రహస్యం ఏమిటంటే ఆనందంగా పనిచేయడమే” - సరోజినీ నాయుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| General English - Introduction & Parts of Speech Nouns \| General Studies for all Competitive Exams |
| Telangana Movement - Astha Suthra Pathakam \| General Studies For All Competitive Exams \| TSAT |
| Indian Economy - Development Index \| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Polity & Constitution - President and Vice President (Part-2) \| GS for All \| T-SAT |
| General English - Verb (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Pancha Suthra Pathakam \| General Studies For All Competitive Exams |
| Indian Economy - Development International Trade (Part-01) \| General Studies For All \|\| T-SAT |
| Indian Polity & Constitution - Devices used in Parliament \|\| GS for All Competitive Exams \|\| T-SAT |
| General English - Verb (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Rashtrapati Uttarvulu Artical 371D (P-1) \| General Studies for All CE |
| Indian Economy-Development International Trade (P-2) \| General Studies For All Competitive Exams |
| Telangana Movement - Rashtrapati Uttarvulu Artical 371D (P-2) \| General Studies for All CE |
| Indian Polity & Constitution - Legislative Procedure \|\| GS for All Competitive Exams \|\| T-SAT |
| General English - Tenses (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |


## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 19

- ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం
- భారతదేశ తొమ్మిదవ రాష్ట్రపతి శంకర దయాళ్ శర్మ జననం – 1918
- సరస్వతి గోరా (స్వాతంత్ర్య సమరయోధుడు, నాస్తికుడు) మరణం – 2006
- ప్రపంచ మానవత్వపు దినోత్సవం
- పురావస్తు శాస్త్రవేత్త మైసూర్ హట్టి కృష్ణ జన్మదినం – 1892
- రియో ఒలింపిక్స్ నందు భారత షట్లర్, తెలుగు తేజం, పి.వి. సింధు రజత పతకం సాధించింది – 2016

"మీ హృదయంలో ఒక్కసారి అసూయకి తావిచ్చారంటే అది మీకు తెలియకుండానే పెరిగి మిమ్మల్ని కృంగదీస్తుంది" - డి. సివింజ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## TGPSC AEE (సివిల్, ఎలక్ట్రికల్) పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. తెలంగాణ మూవ్మెంట్ లో నక్షలైట్ మూవ్మెంట్, తెలంగాణ రాష్ట్ర సమితి  పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ ఎకానమీలో సర్వీస్ సెక్టార్, సెంట్రల్ గవర్న్ మెంట్ పాఠాలతో పాటు డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా భారత్ లో విపత్తుల సమీక్ష, సునామి – కారణాలు & ప్రభావాలు పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

| Assistant Executive Engineer |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Nuclear Sector (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Industrial Sector (Part-4) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : GO 610 \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Geography: Disaster Management Earthquakes \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Nuclear Sector (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Service Sector (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : Girglanic Committe \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Disaster Management: Concepts of Disaster Management \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology - Computers - ICT (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Service Sector (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: Naxalite Movement (నక్సలైట్ ఉద్యమం) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Disaster Management: భారతదేశంలో విపత్తులు సమీక్ష (పార్ట్-1) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology : Computers - ICT (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Service Sector (Part-3) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : ఉత్తర తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు \| TSAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Disaster Management : భారతదేశంలో విపత్తులు సమీక్ష (పార్ట్-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology : Digital India \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Central Government Policy (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: వివక్షతలకు వ్యతిరేకంగా మేధో స్పందనలు, ఇతరులు |
| TGPSC AEE - 2026 PAPER - I \| Disaster Management: సునామి - కారణాలు మరియు ప్రభావాలు) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology : Space Sector (అంతరిక్ష రంగం) (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Central Government Policy (Part-2) \| T-SAT |

"ఒక రోజు నవ్వకుండా ఉన్నామంటే ఆ రోజంతా వ్యర్థమైనట్లే" - చార్లీచాప్లిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: విపక్షతలకు వ్యతిరేకంగా మేధో స్పందనలు, ఇతరులు |
| TGPSC AEE - 2026 PAPER - I \| Disaster Management: సునామి - కారణాలు మరియు ప్రభావాలు) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology : Space Sector (అంతరిక్ష రంగం) (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Central Government Policy (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: భువనగిరి, సూర్యాపేట, వరంగల్ డిక్లరేషన్ \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Disaster Management: తుఫాన్లు కారణాలు ప్రభావాలు \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology : Space Sector (అంతరిక్ష రంగం) (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Central Government Policy (Part-3) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: Naxalite Movement ( నక్సలైట్ ఉద్యమం) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Disaster Management: వరదలు, కారణాలు, ప్రభావాలు \| T-SAT |

### టూరిజం అండ్ మేనేజ్ మెంట్ : ప్రత్యేక అవగాహన తరగతులు




టూరిజం అండ్ మేనేజ్ మెంట్ కోర్సుల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం పది నుండి పది గంటల ముప్పై నిముషాల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఎనిమిది నుండి ఎనిమిది గంటల ముప్పై నిముషాల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. టూరిజం అండ్ మేనేజ్ మెంట్ లో టూరిజం ప్లానింగ్ డెవలప్మెంట్, ఇంపాక్ట్ ఆఫ్ టూరిజం, కెరీర్ ఇన్ టూరిజం పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

## Tourism & Travel Management

| |
|---|
| Tourism & Travel Management: Module 24 \| Role Of It & Digital Platforms In Tourism \| T-SAT |
| Tourism & Travel Management: Module 25 \| Tourism Infrastructure & Policy \| T-SAT |
| Tourism & Travel Management: Module 26 \| Tourism Planning & Development \| T-SAT |
| Tourism & Travel Management: Module 27 \| Tourism Marketing Basics \| T-SAT |
| Tourism & Travel Management: Module 28 \| Sustainable & Responsible Tourism \| T-SAT |
| Tourism & Travel Management: Module 29 \| Impact Of Tourism \| T-SAT |
| Tourism & Travel Management: Module 30 \| Careers In Tourism & Course Review \| T-SAT |

"నేను సత్యమే పలుకుతాను. ఎవరినో సంతృప్తి పరచడం కోసం నా విధి నిర్వహణలో వెన్ను చూపలేను" - సర్దార్ వల్లభాయ్ పటేల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

EMPLOYMENT News



ఈ వారం విడుదలైన ముఖ్య ఉద్యోగ, ప్రవేశ నోటిఫికేషన్లు ఇవే.. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు, నైనిటాల్ బ్యాంక్ లిమిటెడ్, ఆల్ ఇండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తదితర సంస్థల్లో పలు పోస్టులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో వివిధ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం. అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. వీటికి సంబంధించిన వివరాలు

## EMPLOYMENT NEWS

- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ ఇంజినీర్, అసిస్టెంట్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్, ఆఫీసర్ తదితర పోస్టులు
- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ లో మేనేజర్ పోస్టులు
- హైదరాబాద్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో ప్రాజెక్ట్ అసోసియేట్ పోస్టులు
- రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డులో జూనియర్ ఇంజినీర్ పోస్టులు
- గురుగ్రామ్ – నేషనల్ ప్రాజెక్ట్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్ లో సైట్ ఇంజినీర్ పోస్టులు
- నైనిటాల్ బ్యాంక్ లిమిటెడ్ లో ఆఫీసర్ పోస్టులు
- న్యూఢిల్లీ - నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లో డిప్యూటీ మేనేజర్ పోస్టులు
- హైదరాబాద్(సనత్ నగర్) - ఈఎస్ఐసీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో ఫ్యాకల్టీ, సీనియర్ రెసిడెంట్
- హైదరాబాద్ - డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ లో రిసెర్చ్ అసోసియేట్, జూనియర్ రిసెర్చ్ ఫెలో పోస్టులు
- గోరఖ్ పూర్ - ఆల్ ఇండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో జూనియర్ రెసిడెంట్ పోస్టులు
- చెన్నై - పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ పోస్టులు
- ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్, అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ ప్రవేశాలు
- తెలంగాణ రాష్ట్రంలో ఉస్మానియా యూనివర్సిటీ వివిధ యూనివర్సిటీలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష (టీజీ సెట్-2026) నోటిఫికేషన్

"పూల వాసన గాలి వాలును బట్టి వ్యాపిస్తుంది. మనిషి మంచిదనం మాత్రం నాలుగుదిక్కులకూ వ్యాపిస్తుంది" -

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## మనోమిత్ర: వింటూ కాపాడుదాం




తీవ్రమైన మానసిక వేదనలో ఉన్న వ్యక్తితో మనం మాట్లాడే ప్రతి మాట వారి మనసుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ జవహర్లాల్ నెహ్రూ గారు వివరించారు. ఆత్మహత్య గురించి ఆలోచిస్తున్న వ్యక్తిని విమర్శించడం, వారి బాధను తక్కువ చేసి చూడటం లేదా వెంటనే పరిష్కారం చెప్పడం కంటే, వారి భావాలను అర్థం చేసుకుని, గౌరవించి, ఓపికగా వినడం ఎంతో ముఖ్యమని చర్చించారు. ఈ కార్యక్రమంలో సహాయకరమైన, హానికరమైన ప్రతిస్పందనల మధ్య తేడాలు, Immediate Validation, Parallel Processing, భావోద్వేగాలను తిరిగి ప్రతిబింబించడం, సంభాషణలో నిశ్శబ్దం ప్రాధాన్యత వంటి అంశాలను వివరంగా చర్చించారు. అలాగే ముఖ కవళికలు, స్వరంలోని మార్పులు, శరీర భాష వంటి సూక్ష్మ సంకేతాలు బాధలో ఉన్న వ్యక్తితో సంభాషణపై ఎలా ప్రభావం చూపుతాయో వివరించారు. అంతేకాకుండా, సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నించడం ఎందుకు ఎల్లప్పుడూ సరైన పద్ధతి కాదో, Unhelpful Responses ఎలా ఉంటాయో, ముఖ్యంగా జీవితంపై ఆశను కోల్పోయిన వ్యక్తితో మరింత సున్నితంగా, శాస్త్రీయంగా ఎలా మాట్లాడాలో డాక్టర్ జవహర్లాల్ నెహ్రూ గారు వివరించారు. చివరగా, సరైన మాట, శ్రద్ధగా వినడం, భావాలను అంగీకరించడం వంటి చిన్న చర్యలు కూడా ఒక వ్యక్తికి ఎంతో అవసరమైన ధైర్యాన్ని అందించగలవని చర్చలో స్పష్టం చేశారు.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 20

- ప్రపంచ దోమల దినోత్సవం – 1897
- భారతదేశ ఆరవ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జననం – 1944
- రోనాల్డ్ రాస్ మలేరియా పరాన్నజీవులను కనుగొన్నాడు – 1897
- ఆనంద మోహన్ బోస్ (సామాజిక సంస్కర్త) మరణం – 1906
- భారతదేశానికి చెందిన పారిశ్రామిక వేత్త మరియు ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి పుట్టినరోజు – 1946
- తెలుగు సినిమా హాస్యనటుడు బి. పద్మనాభం జననం – 1931
- ప్రముఖ చిత్రకారుడు కాపు రాజయ్య మరణం - 2012


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 21

- ప్రపంచ వృద్ధుల దినోత్సవం
- భారత దేశానికి చెందిన, ప్రఖ్యాత షెహనాయ్ విద్వాంసుడు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ మరణం – 2006
- కె.ఆర్.నారాయణన్ ఉపరాష్ట్రపతి గా బాధ్యతలు స్వీకరించాడు – 1992
- భారతీయ చిత్రకారుడు లక్ష్మా గౌడ్ పుట్టినరోజు – 1940

## యురాలజికల్ క్యాన్సర్లు.. అపోహలు-వాస్తవాలు



యురాలజికల్ క్యాన్సర్లను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ప్రముఖ యూరో-ఆంకాలజిస్ట్ డాక్టర్ సంజయ్ అడ్ల గారు వివరించారు. పురుషుల్లో కనిపించే Prostate Cancer, Urinary Bladder Cancer, Kidney Cancer, Testicular Cancer, Penile Cancer గురించి ప్రజలకు అవగాహన ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూరాలజికల్ క్యాన్సర్ల రకాలు, వాటి మధ్య ఉన్న తేడాలు, వయస్సు, ధూమపానం, కుటుంబ చరిత్ర వంటి ప్రమాద కారకాల గురించి చర్చించారు. మూత్రంలో రక్తం కనిపించడం, తరచుగా మూత్రానికి వెళ్లడం, వెన్నునొప్పి, కారణం లేకుండా బరువు తగ్గడం, Testisలో గడ్డ వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని వివరించారు. అలాగే PSA Test, బయాప్సీ, CT Scan, MRI, PET Scan వంటి పరీక్షల ప్రాధాన్యతను, క్యాన్సర్ దశను ఎలా నిర్ధారిస్తారో వివరించారు. Robotic Surgery, Chemotherapy, Radiotherapy, Immunotherapy, Targeted Therapy వంటి ఆధునిక చికిత్సా విధానాల గురించి కూడాచర్చించారు.చివరగా, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, జీవనశైలి మార్పులు, సరైన Screening మరియు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్లను ముందుగానే గుర్తించడం, చికిత్స ఫలితాలను మెరుగుపరచడం సాధ్యమని డాక్టర్ సంజయ్ అడ్ల గారు స్పష్టం చేశారు. అలాగే యూరాలజికల్ క్యాన్సర్లపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, సరైన వైద్య అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 22

- రాజబహద్దూర్ వెంకటరమ రెడ్డి జన్మదినం – 1869
- అల్లూరి సీతారామరాజు ద్వారా మన్యం విప్లవం ప్రారంభించబడినది – 1922
- టెలివిజన్ ప్రసారాలను ప్రసారం చేయు మొదటి ప్రయోగాన్ని బి.బి.సి నిర్వహించింది – 1932
- మొదటి జెనీవా సదస్సులో 12 దేశాలు సంతకం చేసాయి – 1864

“చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది” - రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## రైతుమిత్ర: ఖరీఫ్ పంటల్లో పోషక యాజమాన్యం - సూచనలు



మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంటల పెరుగుదల, అధిక దిగుబడి రావాలంటే పోషక పదార్థాలు అవసరమని ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. ఆర్. సాయి కుమార్ తెలియజేశారు. అదేవిధంగా మొక్కల జీవన శైలిలో పోషకాలు చాలా అవసరమని తెలుపుతూ, పోషక రకాల గురించి వివరించారు. అలాగే భూసార పరీక్ష, యూరియా, వరిలో జింక్, సల్ఫేడ్ లోపం, పోషకాల వర్గీకరణ, లభ్యత, లోపం, వినియోగం వాటి ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, నత్రజని, భాస్వరం, పొటాషియం పోషకాలు వాటి లోపం నివారణ చర్యలు, వివిధ పంటలో పోషక యాజమాన్య పద్ధతులు, జాగ్రత్తల గురించి తెలిపారు. చివరగా సేంద్రియ ఎరువులతో పాటు సూక్ష్మ పోషకాలు పంటలకు సారిగా అందిస్తే ఎక్కువ దిగుబడి, నాణ్యత, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందవచ్చునని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 23

- టంగుటూరి ప్రకాశం పంతులు జననం – 1872
- తెలుగు రచయిత మరియు కవి ఉండేలా మలకొండ రెడ్డి జయంతి – 1932
- భారత దేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త మరియు వాతావరణ శాస్త్రవేత్త అన్నా మణి జననం – 1918
- చంద్రుని కక్ష్య నుండి భూమి యొక్క చిత్రాన్ని లూనార్ ఆర్బిటర్ 1 తీసింది – 1966
- ఇంగ్లీషు ఛానెల్ ను ఈదిన తొలి భారతీయ మహిళ ఆరతి సాహా మరణం - 1994



"చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది" - రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ఆగష్టు 24th

RYTHUMITRA

04:00PM – 05:00PM

ఆగష్టు 27th

MANOMITHRA

04:00PM – 05:00PM

ఆగష్టు 28th

AAROGYAMITRA

04:00PM – 05:00PM

ఆగష్టు 29th

VYAVASAYAM

04:00PM – 05:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఆగష్టు 25th<br>HORTICULTURE 04:00PM – 05:00PM<br><br>ఆగష్టు 26th SAGUCHATTALU 04:00PM – 05:00PM<br><br>ఆగష్టు 30th<br>Spoorthy 11:00AM – 12:00PM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>07:00AM – 07:30AM 07:30AM – 08:00AM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>OSMANIA UNIVERSITY 08:30AM – 10:00AM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM | ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>06:00 AM to 06:30 AM 06:30 AM to 07:00 AM<br>07:00 AM to 07:30 AM 07:30 AM to 08:00 AM<br><br>ఆగష్టు 30th<br>AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br><br>ఆగష్టు 30th<br>MANOMITHRA 12:00PM – 01:00PM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>DR. BROAU 01:00PM – 02:00PM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>CURRENT AFFAIRS<br>02:30PM – 03:00PM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM |

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: 2 | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>TOURISM & TRAVEL MANAGEMENT COURSE<br>10:00AM – 10:30AM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>09:00PM – 09:30PM<br>09:30PM – 10:00PM<br>10:00PM – 10:30PM<br>10:30PM – 11:00PM | ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>10:00AM - 11:00AM<br>09:00PM - 10:00PM<br><br>ఆగష్టు 24th - ఆగష్టు 30th వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; Gangadi Sudheer, Manager-Programmes; M. Narsinga Rao, Manager-Graphics/Animation; M.V. Sowjanya, K. Sowjanya

Watch Live

YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork

LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork

Follow us on X https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play

DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET